## లోక్ అదాలత్‌లో 2,807 కేసులు పరిష్కారం




కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి

చేవెళ్లటౌన్, డిసెంబర్ 30: రాజీయే రాజమార్గం అని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ శనివారంతో ముగిసింది. జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 2,807 కేసులు పరిష్కారం కావడంతో పాటు రూ.19. 51 లక్షలు రికవరీ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ రిటైర్డ్ జడ్జి సాంబ శివరావు, జూనియర్ సివిల్ జడ్జి పి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 30: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని వినాయకగంజ్ గణపతి దేవాలయంలో సాయిమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా సంకష్టహర చతుర్థి రోజున ప్రత్యేక పూజలు చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణను అభినందించారు. దేవాలయంలో పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా చౌడమ్మగుట్ట వీరాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లత, నాయకులు వెంకటేశ్, చంద్రశేఖర్, గోపాల్, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్‌లాల్ లాహోటి, భరత్, శ్యామ్, అర్చకుడు వికాస్ శుక్లా పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో పూజలు



హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీటీసీ చెన్నయ్య తదితరులు

షాబాద్, డిసెంబర్ 30: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆధ్యాత్మిక చింతనతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్వ జయమ్మ, మాజీ ఎంపీపీ కూర వెంకటయ్య, ఉప సర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, గ్రామస్తులు లింగం, పాపిరెడ్డి, సత్యనారాయణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షుడిగా శ్యాం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 30 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడిగా ఇబ్రహీంపట్నంకు చెందిన సన్నాయిల శ్యాంను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ శనివారం నియమించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 30 : విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఎస్‌ఎఫ్‌ఐ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో ఎస్‌ఎఫ్‌ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని అధ్యాయనం చేయాలన్నారు. సమాజ శ్రేయస్సు కోం ఎస్‌ఎఫ్‌ఐ పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మస్కు చరణ్, వంశీ, శ్రీకాంత్, వరలక్ష్మి, తరంగ్, లక్ష్మణ్, మధు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర కృషి

### ● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్, డిసెంబర్ 30 : మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అధ్యక్షతన మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడానికి తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. అనంతరం ఆయన రూ.60 లక్షలతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత, బీఆర్‌ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య, కౌన్సిలర్లు మల్లేశ్, సిద్దాల జ్యోతి, వేముల స్వాతి, సంగీత, మాధవి, ఉదయశ్రీ, హరిత, కవిత, మంగమ్మ, కీర్తన, ధన్‌రాజ్, బాల్‌రాజ్, శివలింగం, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### ● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆలయ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి

కడ్తాల్, డిసెంబర్ 30 : సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, హారతులు, హోమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆధ్మాత్మిక, ధార్మిక కార్యక్రమాలతో సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఖానాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పీఆర్, ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులు, చేపట్టాల్సిన రోడ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, సర్పంచ్‌లు ఎల్లమ్మ, శ్రీశైలం, ఉప సర్పంచ్‌లు శ్రీశైలం యాదవ్, మణికంఠ, ఎంపీటీసీ రమేశ్, నాయకులు యాట నర్సింహ, కాసు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్‌కు విశేష స్పందన



వేలం పాట నిర్వహిస్తున్న ఈవో

చేవెళ్లటౌన్, డిసెంబర్ 30: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన ఉన్న దేవస్థానానికి సంబంధించిన ఖాళీ స్థలం, షాపులను నెల అద్దెకు మూడు సంవత్సరాలకు గానూ వేలం పాట నిర్వహించారు. కొందుర్గు ఈవో శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహణ అధికారి నరేందర్, ధర్మకర్త శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖాళీ స్థలం వేలం పాటలో గణేశ్ యాదవ్ రూ.15,500, తూర్పు భాగంలోని షాపుల వేలంపాటలో చేవెళ్ల గ్రామానికి చెందిన దామోదర్ యాదవ్ నెల అద్దెకు రూ.8500, పడమటి భాగంలోని షాపులను పి.అనంతరెడ్డి రూ.13500కు దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో నరేందర్, పూజారులు వామనాచారి, శ్రీపాదు, అనంత్ కన్నా, వైభవ్, సుఖేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే చర్యలు



భారత్‌గ్యాస్ గోడౌన్‌ను పరిశీలిస్తున్న అధికారి

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 30 : బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునంద్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం సమీపంలోని భారత్ గ్యాస్ గోడౌన్‌ను ఆయన తనిఖీ నిర్వహించారు. రోజు ఎన్ని సిలిండర్లు సరఫరా చేస్తున్నారు? ఎన్ని కాల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మంచాల, డిసెంబర్ 30 : మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన నోముల పరమేశ్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో తోటి పదో తరగతి 2006-2007 సంవత్సరానికి చెందిన విద్యార్థులు శనివారం రూ.47 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మహేశ్, సురేశ్, శ్రీకాంత్, సుందర్, లింగం పాల్గొన్నారు.



పరమేశ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాటి పదో తరగతి విద్యార్థులు

## రైతులు ఉపయోగించుకోవాలి

కొత్తూరు, డిసెంబర్ 30 : షెడ్డర్, సూపర్ షీడర్‌లను రైతులు ఉపయోగించుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం దత్తత గ్రామం మల్లాపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు షెడ్డర్, సూపర్ షీడర్‌ను ఉపయోగించి వ్యవసాయ అవశేషాలను ముక్కలుగా కోసి భూమిపై, లోపల కలిసి పోయే విధానాన్ని రైతులకు క్షేత్రస్థాయిలో చూపించారు. వీటిని రైతులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిర్ర సాయిలు, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, దత్తత గ్రామ సభ్యులు డా. రమేశ్, డాక్టర్ శైలజ, ఏఈవో అనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

షాబాద్, డిసెంబర్ 30: విద్యుదాఘాతంతో ఓ రైతు మృతిచెందిన సంఘటన షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో జరిగింది. ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం...కుమ్మరిగూడ గ్రామానికి చెందిన ధీమ్ కృష్ణయ్య(50)శనివారం మధ్యాహ్నం 2గంటల సమయంలో తన పొలం వద్ద బోరు నడవకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసేందుకు వెళ్లాడు. అక్కడ తెగిపడిన విద్యుత్ వైరును గమనించక తాకడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులున్నారు. మృతుడి కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 30 : ఓం ప్రగతి సమాఖ్య నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను శనివారం సంఘం అధ్యక్షుడు మెట్టు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ..ఓం ప్రగతి సమాఖ్య ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో తోడ్పాటునిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఈవో సంగీత, ఉపాధ్యక్షులు నాగరాణి, సభ్యులు లింగమయ్య, వెంకటాచారి, రామేశ్వరి, అరుంధతి, పర్వీన్, లలిత, పద్మ పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



వంటలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

యాచారం, డిసెంబర్30: మండలంలోని నందివనపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు స్టాల్స్‌లలో కేఎస్పీ, చికెన్ బిర్యానీ, డబుల్‌కా మీఠా, జొన్నరొట్టె, చికెన్ ఫ్రై, పులిహోర, మంచూరియా, నువ్వుల లడ్డూ, ఆలు ఫ్రై తదితర వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌నాయక్, పద్మశ్రీ, శ్రీలత, అరుణ, విజయరాణి, మల్లీశ్వరి, వెంకట్‌రెడ్డి, అజయ్‌రాథోడ్, సురేశ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

ఆమనగల్లు, డిసెంబర్ 30 : అయోధ్య రామాలయంలో ప్రత్యేక పూజలు అందుకున్న అక్షింతలు శనివారం ఆమనగల్లు పట్టణానికి చేరాయి. భక్తులు అక్షింతలను పట్టణంలోని గుర్రంగుట్ల మార్కండేయస్వామి ఆలయం నుంచి అంగడి బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.